

## వ్యవసాయ మెలుకువలపై అవగాహన

**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** మండల కేంద్రంలోని జ్యోతి బాపులే ఇంగ్లీష్ మీడియం విద్యాలయంలో విద్యార్థులకు శనివారం వన్డే కిసాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ అధ్యాపకులు పుస్తకంలో ఉన్న వ్యవసాయం పాఠం ఆధారంగా పిల్లను పొలంలో తీసుకెళ్లారు. వ్యవసాయ క్షేత్రాల్లో దున్నడం, జంబూ కొట్టడం, వరినాట్లు వేయడం, వాటికి చీడపీడలు సోకినప్పుడు మందులు వాడటం వంటి అంశాలను వివరించారు. అలాగే పంట పొలంలో వడ్లను సమృద్ధిగా పండించి ఇంటికి తీసుకొచ్చిన తర్వాత బియ్యం ఎలా వస్తుందనే వాటి గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా నాట్లు వేయడం కట్టలు (వరాలు) చెక్కడం లాంటి పనులు చేసి ఒక పాఠం నేర్చుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ కె వసంత్ తెలిపారు.

## ఏపీఎంగా మోహన్ దాస్



**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** మండల కేంద్రంలోని దివ్యజ్యోతి మండల సమైక్య కార్యాలయం నూతన ఏపీఎంగా రత్నం మోహన్ దాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు.. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో విధులు నిర్వహించి ఆయన బదిలీపై బెజ్జూర్ మండలానికి వచ్చారు. గతంలో ఈ మండల సమైక్యకు ఏపీఎం గా విధులు నిర్వహించిన మోహన్ లాల్ చింతలమానపల్లికి బదిలీ అయ్యారు. మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి రజిత సమక్షంలో బాధ్యతలు స్వీకరించినట్లు మోహన్‌దాస్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు దివ్యజ్యోతి మండల సమైక్య అధ్యక్షులు, సిబ్బంది శాలువతో సన్మానించారు. మహిళా సాధికారిక ఆర్థిక అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిబ్బంది, సీసీలు, వీఓఏలు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## రాజ్ గోండ్ సేవా సమితి మండల కమిటీ



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** రాజ్ గోండ్ సేవా సమితి నేరడిగొండ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆత్రం సోనేరావు, అధ్యక్షులు ఆత్రం నగేష్, ప్రధాన కార్యదర్శి జూగ్నక్ ప్రకాష్లను సర్మేడి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లఖంపూర్ రాయి సెంటర్ సర్మేడి ఆత్రం గంగారాం, రోల్ మామడ పటేల్ అర్క యాదవురావు, యాపల్‌గూడా పటేల్ మండాడి భీంరావ్, బోథ్ మండల అధ్యక్షులు కనక అమృత్ రావ్, మాజీ ఎంపీటీసీ మండాడి కృష్ణ, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో అఖండ భజన



**ఉద్యమ కెరటం, వాంకిడి:** మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం లో శ్రావణ మాస రెండో శనివారం సందర్భంగా గంగాపుత్రులు (ఎక్క) అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ భజన ఆదివారం 12 గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని గంగపుత్రుల కార్యనిర్వహణ అధ్యక్షులు డొకే బీమా తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ భజన కార్యక్రమంలో బావునే రమ, డోకే మొండి, బావనే నాందేవ్, టెంకే భీమా, బోయిరే నాగు, డోకే దుర్గాజీ, బావనే మొండి, బోయిరే మాధవ్, విభూతి శివశంకర్, సదశివ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు సోదరడు రాథోడ్ నర్సింగ్ నాయక్ శుక్రవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ తో పాటు పలువురు మండల నాయకులు పరామర్శించారు. శనివారం వారి నివాసానికి చేరుకున్నారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దావుల భోజన్న, మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం మందమర్రి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.. మండల తహశీల్దార్ సతీష్ కుమార్‌తో కలిసి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలను సందర్శించారు. వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తుందని, నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన తాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సుల్లో అందిన భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించారు. రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ రకాల ధృవపత్రాల మంజూరు కోసం అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



**ఉద్యమ కెరటం, ఉట్నూర్:** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఉట్నూర్ సీడీపీఓ మాస ఉమాదేవి అన్నారు. శనివారం ఉట్నూర్ మండలంలోని ఎంఆర్ఓ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, గ్రామ పోషణ ఆరోగ్య దినం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఎంతో పట్టించాలని బాలింతలకు సూచించారు. ప్రసవానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసవమైన అరగంట నుంచి గంటలోపు మొదటగా వచ్చే ముర్రుపాలు పిల్లలకు పట్టించాలని పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రసవానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బిడ్డకు పాలు పట్టే విధానాన్ని వివరించారు. పిల్లలకు సరిపడా పాలు రావడం కోసం బాలింతలు పోషకాహారం తీసుకోవాలని అన్నారు. తల్లిపాలతో బిడ్డకు, తల్లికి కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో తల్లి, బిడ్డల సంక్షేమం కోసం పాటించాల్సిన పరిశుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం, తాగునీరు, ఇతర అంశాలపై వివరించారు. 3 సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా పంపించాలన్నారు. ఆటాపాటలతో విద్య బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ జయశీల, ఆరోగ్య కార్యకర్త గౌడని బాయి, సెక్టార్ సూపర్ వైజర్ మంజులత తదితరులు పాల్గొన్నారు.



## ఆకాశవాణిలో పులాజీ అమృతవాణి ప్రసారం

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** ఆధ్యాత్మిక గురువు శ్రీ సిద్దేశ్వర సంస్థానం పట్నాపూర్‌కు చెందిన శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పులాజి బాబా, బోధనలు, మహిమలపై రాసిన 108 దోహేలు కవితల రెండో భాగాన్ని ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ఎఫ్ఎం రేడియోలో ఆదివారం ప్రసారం చేశారు. సాయంత్రం 6.20 నిమిషాలకు 'పల్లె పదాలు' కార్యక్రమంలో భాగంగా వీటిని ప్రసారం చేయడం జరిగిందని ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్ర డైరెక్టర్ కేంద్రే రామేశ్వర్ తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త, హిందీ ఉపాధ్యాయులు ఆదిలాబాద్కు చెందిన సుకుమార్ పెట్కులే రాసిన ఈ దోహేలను సంగీతం మాస్టారు మల్లెల కబీర్ దాస్ సంగీతాన్ని అందించగా, తబలా వాదకులుగా కోవ సీతారాం, హిందీ పండితులు కురుసంగే ఉద్ధవ్ లు తబలా, తాళాలను అందించినట్లు పేర్కొన్నారు.. అలాగే సావిత్రిబాయి పూలే మహిళా మండలి సభ్యురాలు మనిషా సతీష్ గురుణులే గానం చేయగా, దాని భావాన్ని తెలుగులో సుకుమార్ పెట్కులే, మరాఠీలో సతీష్ గుర్నూలే లు వివరించడం జరిగిందన్నారు.. కాగా సద్గురు పులాజి బాబా బోధనలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయని, సరళమైన ప్రాంతీయ భాషలో వీటిని రాసి భావాన్ని వివరించి చెప్పడం జరిగిందని తెలిపారు. ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ద్వారా సద్గురు పులాజి బాబా బోధనలను, ఆధ్యాత్మిక జ్ఞాన సంపదను తెలుసుకొని సద్గురువుల మార్గదర్శనలో జీవితాలను పావనం చేసుకోవాలని సుకుమార్ పెట్కులే కోరారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ



**ఉద్యమ కెరటం, గంభీరావు పేట:** గంభీరావు పేట మండలం నర్మాల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఒరిగంటి నర్సింలు ఆధ్వర్యంలో 27 లబ్ధిదారులకు శనివారం నూతన రేషన్ కార్డులను ప్రజల ఇంటి వద్దకు వెళ్లి పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు మాట్లాడుతూ గత పదేళ్లలో రాని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన ప్రతి కుటుంబానికి మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ నాగయ్య, తిరుపతి గౌడ్, చాత్రబోయిన చిన్న మల్లయ్య, లచ్చయ్య, గేరిగంటి రాయనర్సు, డీలర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## బీసీ హాస్టల్‌ను సందర్శించిన కలెక్టర్

**ఉద్యమ కెరటం, గంభీరావు పేట:** గంభీరావు పేట మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. గంభీరావు పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ విజ్ఞప్తి మేరకు పరిశీలించారు. బీసీ హాస్టల్ పాత భవనాన్ని పునర్ నిర్మాణం చేయడమా, లేక నూతన భవన నిర్మాణం చేయడం అవసరమా అని సోషల్ వెల్ఫేర్ అధికారులను నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యాంనాయక్

**ఉద్యమ కెరటం, వాంకిడి:** పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యాంనాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఎదుట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రేషన్ కార్డుల లబ్ధిదారులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లలో ఏ ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన రేషన్ కార్డులతో పాటు కుటుంబ సభ్యుల పేర్లు చేర్పుతో రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500 లకే గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్న బియ్యం, మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నూలే నారాయణ, పట్టణ అధ్యక్షులు మండలకార్ అనిల్, నాయకులు దీపక్ ముండే, జీవన్, వెంకటేష్, గణేష్, ప్రశాంత్, గుండయ్య, సెల్వట్కర్ పెంటూ తదితరులు పాల్గొన్నారు.





# సంపూర్ణత అభియాన్‌లో ఉమ్మడి జిల్లా అత్యుత్తమం

## గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహణలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమంగా నిలిచింది. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గల దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియా న్‌లో అత్యుత్తమ సేవలు అందించిన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తరపున జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

### ఉట్నూర్ ఐటీడీఏకు పురస్కారం..

**ఉద్యమ కెరటం, ఉట్నూర్:** ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ అత్యుత్తమంగా నిలిచింది. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గల దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియాన్‌లో భాగంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి సంక్షేమ ఫలాలు అందించడంలో అత్యుత్తమ సేవలు అందించిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

### గవర్నర్ చేతుల మీదుగా రాజర్షి షా అవార్డు

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** నీతి అయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషన్ బ్లాక్ నార్నూర్ శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ను జిల్లా కలెక్టర్ రాజర్షిషా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషన్ బ్లాకులలో నార్నూర్ మొదటి స్థానంలో నిలిచి ఏకైక స్వర్ణ పతకాన్ని గెలిచింది. ఆరోగ్య, పోషణ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర ఆరు సూచికలలో మెరుగైన పనితీరును ప్రదర్శించినందుకే ఈ పురస్కారం లభించిందని అధికారులు వెల్లడించారు.







# జోరుగా ఇసుక అక్రమ రవాణా

## గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న దందా

## లారీ , జెసిబి పట్టుకున్న అధికారులు..

**ఉద్యమ కెరటం, రెబ్బెన :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. రెబ్బెన మండలంలోని గోలేటి క్రాస్ రోడ్, తక్కల్లపల్లి, వంకులం, ఇంద్రానగర్ , పులిమడుగు, గంగాపూర్ తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఇసుక డంపులను రహస్యంగా ఉంచుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రెబ్బెన మండల కేంద్రంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా వాగులు వంకల నుండి ఇసుకను సేకరించి కొన్ని రహస్య ప్రాంతాలలో ఉంచుతూ రాత్రి సమయంలో జెసిబి ద్వారా లారీల్లో ఇసుకను నింపి అక్రమంగా సరఫరా చేస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గుట్టు చప్పుడు కాకుండా దర్జాగా యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. రహస్య ప్రాంతాల్లో డంపుల వద్ద ఉన్న ఇసుకను లారీల్లో నింపి ఆసిఫాబాద్ ఎక్స్ రోడ్డు నుండి, ఉట్నూర్, ఆదిలాబాద్, తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గతంలో జిల్లాఅదనపు ఎస్పీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. దీంతో అక్రమ ఇసుక రవాణాకు కళ్లెం పడింది. ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న చెక్ పోస్ట్ నుఎత్తివేయడంతో అక్రమ ఇసుక వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత 15 రోజుల క్రితం రెబ్బెన మండలంలోని పులిమడుగు వద్ద నిల్వ ఉన్న ఇసుకను మైనింగ్, పోలీస్ అధికారులు పట్టుకొని పంచనామా నిర్వహించినప్పటికి ఆ నిల్వలను మాయం చేసిన సంఘటనలు సైతం ఉన్నాయి. తాజాగా శనివారం ఉదయం రెబ్బెన మండలంలోని గొల్లగూడ వాగు వద్ద జెసిబితో నింపినలారీనీ రెబ్బెన పోలీసులు పట్టుకున్నారు. ఈ విషయమై రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ ను వివరణ కోరగా లారీని , జెసిబిని పట్టుకున్న మాట వాస్తవమేనన్నారు.



# బాక్సింగ్ క్రీడాకారులకు కలెక్టర్ అభినంధన

**ఉద్యమకెరటం, మంచిర్యాల:** హైదరాబాద్ లోని షేక్ పేటలో జూలై 25 నుంచి 27 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్ లతో కలిసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు బి అనురాగ్ బంగారు పతకం, ఎం అశ్వద్ వెండి పతకం, బి రుత్విక్ కుమార్, జి శ్రీనాథ్ లు కాంస్య పతకాలు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారని తెలిపారు.



# రాజ్ గోండ్ సేవా సమితి కమిటీ ఎన్నిక

**ఉద్యమ కెరటం, గుడిహత్నూర్:** గుడిహత్నూర్ మండలం మాన్కాపూర్ రాయిసెంటర్‌లో రాజ్ గోండ్ సేవా సమితి మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు పంద్రం శంకర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా భగవంత్‌రావు, అధ్యక్షుడిగా జాలీమ్, ప్రధాన కార్యదర్శిగా సుంగన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పంద్రం శంకర్ మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి రాజ్ గోండ్ సేవా సమితి సభ్యులు కృషి చేయాలని కోరారు.

# పాదయాత్రను జయప్రదం చేయండి



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** ఖానాపూర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న జనహిత పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ , ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ మండలం బాదన్ కుర్తి గ్రామం నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, ఐఎన్ టీయూసీ, ఎన్ఎస్‌యూఐ, బ్లాక్ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**ఉద్యమ కెరటం, తాండూర్:** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి కాలనీలో అధిక లోడ్ సమస్యను తీర్చాలని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు ఈనెల 30న వినతి తాండూర్ మండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈసాతో కలిసి విద్యుత్ శాఖ ఎస్ఈ ఎంబడి రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. చిన్న ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయడం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కాలనీలో ఉన్న మినీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ కాలనీలో మినీ ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ లైన్మెన్ డి గిరిబాబు, సిబ్బంది, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# హామీ మేరకు ఉద్యోగాలివ్వాలి



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బీఆర్ఎస్‌వీ ప్రెసిడెంట్ బడికెల శ్రవణ్ డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా యువత, విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తోందని మండిపడ్డారు. అబద్ధపు హామీలతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, లేని పక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్, చెన్నూర్ పట్టణ అధ్యక్షులు ఎండి నాయక్, నాయకులు అజయ్, చంద్రకిరణ్, దేవి సాయికృష్ణ, శివ, మనీ, తాంద్ర నరేష్, వేల్పుల సాగర్, చిలుక అజయ్, సాయికిరణ్, సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి ని కలిసిన తాండూర్ నేతలు



**ఉద్యమ కెరటం, తాండూర్:** తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిను మందమర్రిలోని అయన నివాసంలో శనివారం తాండూర్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అభివృద్ధి పనుల విషయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, టి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

